విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 28 నవంబరు 2025 8 పేజీలు

ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం సేకరణ ప్రక్రియను అధికారులు మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. నియమించిన నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలకు వెళ్లి అక్కడే ఉండాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి తక్షణమే కలెక్టరేట్‌కు సమాచారం పంపాలన్నారు. అధికారులకు కేటాయించిన ఆయా ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించాలన్నారు. ఈనెల 30వ తేదీన, డిసెంబర్ ఒకటో తేదీన బాపట్ల జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైనన్ని టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేశామన్నారు. వర్షం రాకముందే ధాన్యం ఆరబెట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తేమ 17 శాతానికి రాగానే ఆర్ఎస్‌కెలలో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు సమృద్ధిగా కేటాయించామన్నారు. రైతులు ఎవరు కాల్ చేసినా అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. జిపిఎస్ నమోదు చేసుకున్న వాహనాలను మాత్రమే అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో 505 వాహనాలను ఆర్ఎస్‌కెల అనుసంధానించా మన్నారు. అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచనలు చేశారు.

వసతి గృహాలు తరచుగా తనిఖీలు చేయాలి

ప్రభుత్వ వసతి గ్రహాలను అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వసతి గృహాలలో వంట గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. విద్యార్థులకు తయారుచేసే భోజనం నాణ్యతతో ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నాలుగో తరగతి ఉద్యోగులపై ఉందన్నారు. వంటశాలలో వస్తువులు, పరికరాలు అన్ని ఉన్నాయా, లేదా పరిశీలించాలన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ.16.5 లక్షల విలువల 22 బైకులు స్వాధీనం
- ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన అమృతలూరు పోలీసులు
- మీడియాతో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : చెడు వ్యసనాలకు బానిసలై విలాసాల కోసం ఇంటి ముందుకు తాళాలు వేసి ఉన్న బైకులు పొలం పనులకు వెళ్లి రోడ్డు పక్కన పార్కు చేసుకుంటున్న బైకులను చాకచక్యంగా లాక్ తీసి బైకులను దొంగతనం చేసి ఇతర ప్రదేశాల్లో అమ్ముతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ నేతృత్వంలో అరెస్ట్ చేసి కటకటాలకు వెనక్కి పంపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ యద్దనపూడి మండలం, చిమటవారిపాలెం గ్రామంకు చెందిన థంకసాల సుబ్బారావు డీలక్స్ బైక్‌ను అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామంలో ఈ ఏడాది జూన్ నెల 27వ తేదీన పార్క్ చెయ్యగా గుర్తు తెలియని వ్యక్తులు దానిని

మిగతా 2 లో ...

పాకిస్తాన్ జెండాతో సోషల్ మీడియాలో పోస్టు 8 లో..

ఆదర్శ కమ్యూనిస్టు మేఖా శశిరేఖమ్మ

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవివి ప్రసాద్

విశాలాంధ్ర - త్రిపురాంతకం: ఆదర్శ కమ్యూనిస్ట్ మేఖా శశిరేఖమ్మ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవివి ప్రసాద్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, త్రిపురాంతకం మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున అధ్యక్షతన కామ్రేడ్ మేఖా శశిరేమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శశిరేఖమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో, కాకాని వారి శంకర్ కంటి వైద్యశాల వారి ద్వారా ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. వివిధ గ్రామాలనుండి క్యాంపునకు కంటి సమస్యలతో ఉన్నవారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. క్యాంపులో పాల్గొన్న వారికి ముందుగా డాక్టర్ శ్రీతిక వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొందరికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవివి ప్రసాద్ మాట్లాడుతూ శశి రేఖమ్మ ప్రజా సమస్యలకు అనేక పోరాటాలు నిర్వహించింది అన్నారు. చల్లపల్లి జమీందారు వ్యతిరేక పోరాటంలో తన భర్తను కోల్పోయినా మొక్క ఓణి ధైర్యంతో జీవితమంతా కమ్యూనిస్ట్ ఉద్యమానికి అంకితం అయ్యారు అని అన్నారు. శశిరేఖమ్మ ఆశయాలు సిపిఐ నాయకులు కొనసాగించాలని సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని ఆయన

మిగతా 2 లో ...

మార్కాపురం జిల్లా ఏర్పాటు సమష్టి ఉద్యమ ఫలితమే

జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా, కో కన్వీనర్ అందె నాసరయ్య

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు ప్రకటన మార్కాపురం జిల్లా సాధన సమితి సమష్టి ఉద్యమ ఫలితమేనని మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా, కో కన్వీనర్ అందె నాసరయ్య లు తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సాధన సమితి నాయకులు డీ.కే.ఎం రఫీ అధ్యక్షతన మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కారణమైన మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో విజయోత్సవ సమావేశం జరిగింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ స్వీట్స్ పంచుతూ, టపాసులు కాల్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్, డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, కో కన్వీనర్ అందె నాసరయ్య, సాధన సమితి నాయకులు దగ్గుబాటి సోమయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, ఎం.పి.జె రాష్ట్ర అధ్యక్షులు షేక్ రజాక్, సిపిఐ నాయకులు షేక్ ఖాసింలు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రకటన మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలోని ఉద్యమ ఫలితంగా ఈ ప్రకటన వెలువడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల కలలు సాకారం అయ్యాయని, ఈ ప్రాంత ప్రజల కలల సహకారం నేటికి ఇంకా పూర్తి కాలేదని, గిద్దలూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, దొనకొండ, కురిచేడు మండలాలు ఒంగోలుకు సుదీర్ఘ దూరం కావడంతో దర్శి నియోజకవర్గాన్ని కూడా మార్కాపురం నూతన జిల్లాలో బాగం చేయాలని డిమాండ్ చేశారు. మల్లికార్జున స్వామి శ్రీశైలం ప్రాంతాన్ని కూడా మార్కాపురం జిల్లాలో కలపాలని కోరారు. మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో 65 రోజులు పాటు సుదీర్ఘ ఉద్యమంలో పాలుపంచుకున్నటువంటి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక, కర్షక, రైతు, వివిధ కుల సంఘాలు, విద్యార్థి, యువజన, మహిళ ఉద్యోగ సంఘాల అందరికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏ ఒక్కరి నాయకత్వంలో జరిగిన ఉద్యమం కాదని ఇది సమష్టి ఉద్యమమేనని సమష్టి విజయమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, సిపిఐ (ఎం) నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, కార్మిక, కర్షక, రైతులు పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు 2 లో..

సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి 3 లో..

పేదల ఆరోగ్యానికి పెద్దపీట మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి 4 లో..

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-మర్రిపూడి : మర్రిపూడి మండలం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య ఆధ్వర్యంలో అగ్రహారం, కెల్లంపల్లి, శివరాయునిపేట, కాకర్ల, చిమట జువ్విగుంట, తంగెళ్ల, ధర్మవరం గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎర్రయ్య మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు, పి ఎఫ్,చెల్లించాలని మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులుగా అల్లడి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఓ వెంకటేశ్వర్లను ఆడహాక్ బాడి ఎన్నిక జరిగింది.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షల మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపిన సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబును సిఎమ్ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజలు మీ సేవలు జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు.

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ..

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరు గ్రామంలో మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రయిజస్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో 30 రోజులు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకు సంబంధించిన మెటీరియల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రాజెక్ట్ సెక్రటరీ తెలియజేశారు. మహిళా సాధికారతే సమాజ ధ్యేయంగా, మహిళలు తమ కాళ్ళమీద తాము నిలబడుతూ, కుటుంబానికి,సమాజానికి వారే గొప్ప శక్తి అని సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.ఎల్.ఎస్.రెడ్డి తెలియజేశారు. ఇంటికి దీపం ఇల్లాలే అన్న మాటకు నిర్వచనం సార్థకం చేయాలని మహిలకు సామాజిక సేవ కార్యకర్త తెలగతోటి శామ్యూల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ టీచర్ శివపార్వతి, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

-సింగరాయకొండ సీఐ హజరత్తయ్య

విశాలాంధ్ర - సింగరాయకొండ : ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మీ అందరు కలిసికట్టుగా ఉంటేనే పరిష్కార మార్గాలు దొరుకుతాయని, మీ వంతుగా తీసుకుంటున్న చర్యలు ఏమీ కనబడటం లేదని షాపుల యజమా నులను సింగరాయకొండ సీఐ హజరత్తయ్య గురువారం ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో కేంద్ర మండల సింగరాయకొండ ప్రధాన రహదారి ట్రాఫిక్ సమస్య పరిష్కార విషయమై తోపుడు బండ్ల వారికి కౌన్సెలింగ్‌లో భాగంగా తోపుడు బండ్లు,షాపుల వారు రోడ్లకు ఇరువైపులా పందిళ్ళు వేసి రోడ్డు ను ఆక్రమించి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని, తద్వారా రోడ్డుపై వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారని, తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన అన్నారు. కనుక వాహనదారులు వారి వాహనాలను దగ్గర్లోని పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా చాలా వరకు ట్రాఫిక్ సమస్య తగ్గేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

కీచక ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

సమగ్రంగా విచారిస్తున్నామన్న ఎస్పీ రజియా సుల్తానా

విశాలాంధ్ర నాగులుప్పలపాడు: విద్యార్థినుల పట్ల అసభ్య పవర్తించిన కీచక ఉపాధ్యాయులపై పోలీసులు పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బి.నిడమనూరు గ్రామంలోని హైస్కూల్ ప్లస్ పాఠశాలలో పలువురు విద్యార్థినులు ఇంటర్ చదువుతున్నారు. ఈ క్రమంలో అక్కడ తెలుగు ఉపాధ్యాయుడిగా బక్కముంతుల వినయ్ గత రెండున్నరేళ్లగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నాడు. అయితే కొన్ని రోజులుగా పాఠశాలలోని విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఇద్దరు విద్యార్థినుల పట్ల వేధింపులు తీవ్రంగా ఉండడంతో వారు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై వివిధ సెక్షన్ల కింద నాగులుప్పలపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రజియా సుల్తానా మాట్లాడుతూ ఆయనపై గతంలో కూడా పలు ఆరోపణలున్నా యన్నారు. ఈయన సర్వీస్ రికార్డును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయనపై గతంలోనూ పలు ఆరోపణలున్నాయన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు సస్పెండ్ అయినట్లు తెలిపారు. దీనిపై సమగ్రంగా విచారించనున్నట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు పాక్సో యాక్టు కింద కేసు నమోదు చేశారు. ఇక ఘటనపై డిప్యూటీ ఈవో చంద్రమౌళీశ్వరరావు, జీసీడీవో హేమలతలు విచారించారు. డీఈవోకు సమగ్ర నివేదికను అందజేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలి

విశాలాంధ్ర - ముండ్లమూరు: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ప్రకాశం జిల్లా జట్టు విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్ 14 బాల బాలికలకు, క్రీడాకారులకు శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనకాపల్లిలో త్వరలో జరగబోయే రాష్ట్ర టోర్నమెంట్లో ప్రకాశం జిల్లా క్రీడాకారులు విజయం సాధించి ప్రథమ స్థానం సాధించాలని ఆమె అన్నారు. జిల్లా జట్టులో ప్రథమ స్థానం సాధించిన తొమ్మిదో తరగతి విద్యార్థి వరగాని రాజేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా జట్టుకు శిక్షణ కార్యక్రమం విజయవంతం గా పూర్తి చేసిన పిడి ఇంతా సోమశేఖర్ రెడ్డి నీ ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ

విశాలాంధ్ర నాగులుప్పలపాడు: మండలంలోని టి. అగ్రహారం గ్రామంలో ఏకశిల అభయాంజనేస్వామి విగ్రహ ప్రతిష్ఠ గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి వాయువిగ్రహంతో పాటు బాల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

జాతీయ స్థాయికి ఉమామహేశ్వరపురం విద్యార్థులు

విశాలాంధ్ర - ముండ్లమూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14 సాఫ్ట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఉమామహేశ్వర పురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 22, 23, 24న వైఎస్ ఆర్ కడప జిల్లా పులి వెందులలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రకాశం జిల్లా తృతీయ స్థానంలో నిలిచి కాస్య పతకం కైవసం చేసుకున్నది. ఈ జట్టులో ప్రతిభ కనపరచిన ఉమామహేశ్వర పురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు బాగ్యశ్రీ, సీహెచ్ హరి ప్రియ లు జాతీయ స్థాయి జట్టులో ఎంపికయ్యారు. విద్యార్థులను, అద్భుతంగా శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పేర్ని తిరపతి స్వామి ని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు బి మాధవి, పాఠశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ ఈ రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నూతన ఏటీఎం

విశాలాంధ్ర - సి ఎస్ పురం : శీలంవారిపల్లి గ్రామంలో గల కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకు ఏటీఎంను గురువారం సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి దంపతులు, తిరుపతి కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల లో ని విద్యార్థులు మరియు పరిసర గ్రామాల ప్రజలు కళాశాలలో ఏర్పాటు చేసిన ఏటీఎం సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు.

పాడి రైతులకు అండ...మినీ గోకులం

విశాలాంధ్ర - పుల్లల చెరువు : పుల్లల చెరువు మండలం మల్లపాలెం గ్రామ పంచాయతీలో పల్లె పండుగ 2.0 సందర్భంగా మినీ గోకులం షెడ్ శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ పోట్ల గోవిందు మాట్లాడుతూ పాడి రైతులకు అండగా మినీ గోకులం ఉంటుందని అన్నారు. గోకులం పథకం కింద షెడ్లనిర్మాణానికి పశువుల పెంపకందార్లకు 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందార్లకు 70 శాతం చొప్పున రాయితీలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండ పాలెం నియోజకవర్గం ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు,పుల్లల చెరువు టిడిపి మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, పుల్లల చెరువు పరపతి సంఘం అధ్యక్షుడు పాతకోటి రామి రెడ్డి, నాయుడు పాలెం ఎంపీటీసీ వెంగయ్య,సీనియర్ నాయకులు శనగ నారాయణ రెడ్డి,రెంటపల్లి సుబ్బారెడ్డి, మేడికొండ లక్ష్మణ్, ఏపీఓ మోషే,ఈసి పాల్గొన్నారు.

ఘనంగా వెన్నా హనుమారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, విహెచ్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మార్కాపురం మండలం దరిమడుగు లోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది నడుమ ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పలువురు వైకాపా నేతలు, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యాపకులు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను విద్యార్థుల మధ్య కట్ చేశారు.కళాశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వెన్నా హనుమారెడ్డి ప్రారంభించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

దొంగిలించారని అమర్తలూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వరుసగా చోటు చేసుకుంటున్న ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ సవాలుగా తీసుకొని బాపట్ల సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో సిసిఎస్ సిఐ ప్రేమయ్య, అమృతలూరు ఎస్సై రవితేజలు సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాల సమాచారం ఆధారంగా వరుసగా జరుగుతున్న బైక్ దొంగతనం కేసులను చాకచక్యంగా చేదించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠా సభ్యులు పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన కొమ్ము వెంకట సాయి, కొమ్ము సాయి కృష్ణ, సంపంగళి నాని, సయ్యద్ నాగూర్ వలి, బండి శివారెడ్డి, పందుల రమేష్ బాబులను అరెస్టు చేసి వారి నుండి దొంగిలించబడిన 16.5 లక్షల విలువ గల 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వాటిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులపై అనేక జిల్లాలలో కూడా కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ చూపిన సిసిఎస్ డిఎస్పి పి జగదీష్ నాయక్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమయ్య, సిసిఎస్ ఎస్ఐ రవి ప్రకాష్, సిసిఎస్ ఎస్ఐ రాంబాబు, సిసిఎస్ కానిస్టేబుల్ కోటేశ్వర రెడ్డి, సిసిఎస్ కానిస్టేబుల్ క్రిష్ణ, సిసిఎస్ కానిస్టేబుల్ సురేష్, సిసిఎస్ కానిస్టేబుల్ దాసు, చిరంజీవి,సిసిఎస్ హోంగార్డ్ రఫూఫ్, అమర్తలూరు ఎస్సై కె రవితేజ, అమర్తలూరు ఏఎస్ఐ పి సత్యనారాయణమూర్తి, అమర్తలూరు కానిస్టేబుల్ పి అనిల్ కుమార్, అమర్తలూరు హోంగార్డు టి.రాజేష్ లను జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులను అందజేశారు.

ఆదర్శ కమ్యూనిస్టు మేఖా శశిరేఖమ్మ

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. తనలాగే అనేకమందిని స్ఫూర్తిగా నిలిపి అనేకమంది ఉద్యమ నాయకులను తయారు చేశారన్నారు.ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నిలవాలన్నారు. త్రిపురాంతకం మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో ఉంటూ చుట్టూ ఉన్న గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా అడుగులు వేశారన్నారు. ఆ గ్రామాల్లో విద్యుత్,మంచినీటి,రోడ్ల నిర్మాణానికి కృషి చేశారన్నారు.అనంతరం శంకర్ కంటి వైద్యశాల సిబ్బంది నాగబాబు మాట్లాడుతూ శాస్త్ర చికిత్సకు ఎంపిక అయినవారు ఆధార్, ఫోన్ నెంబర్,వచ్చే వారి వెంట సహాయకులను తీసుకురావాలన్నారు. వీరిని ఉచితంగా తమ బస్‌లో తీసుకువెళ్లడం జరుగుతుందని, మరలా ఇంటికి బస్ ద్వారానే ఇంటివద్దకు తీసుకువస్తామని తెలిపారు. వచ్చినవారికి ఉచిత భోజన వసతి ఉండేదుకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ నియోజక వర్గ పరిధిలో కమ్యూనిస్ట్ పార్టీ సహకారంతో వేలాదిమంది వృద్ధులకు,కంటి చూపు రావడానికి కృషి జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సాంబశివరావు, దోర్నాల కార్యదర్శి విశ్వరూపాచారు, పుల్లచెరువు కార్యదర్శి గురునాధం, మహిళా నాయకురాలు లక్ష్మీ, వైద్యశాల సిబ్బంది సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర - దర్శి : ప్రజల అవసరాలు తెలుసుకొని, ప్రజలకు సౌలభ్యమైన పాలన అందించే లక్ష్యంగా మన కూటమి పాలన సాగుతుందని మరోసారి రుజువైందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. దర్శి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల కనుగుణంగా దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోని కొనసాగించడం ఎంతో ఆనందకరమైన తీపి కబురుగా డాక్టర్ లక్ష్మీ కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ బాబు , రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ , విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలాబాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

మంత్రి అనగానికి డాక్టర్ లక్ష్మీ వినతి

విశాలాంధ్ర - దర్శి: దర్శిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రెవిన్యూ సబ్ రిజిస్టర్ల శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్‌ను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. సచివాలయంలో గురువారం మంత్రి అనగానిని డాక్టర్ లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిసి ప్రకాశం జిల్లాలో దర్శిని కొనసాగించడం పట్ల ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అవసరమైన సుమారు రెండు కోట్ల నిధుల అంచనాలతో మంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. అదే విధంగా దర్శి నియోజకవర్గం కి రెవిన్యూ డివిజన్ గా అద్దంకి ఉంటుందని కూడా ఈ సందర్భంగా మంత్రి తో జరిగిన చర్చలలో వివరించినట్లు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి నారా లోకేష్ బాబు, మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దర్శి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దర్శిని ప్రకాశంలో కొనసాగించడం మన కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయంగా ఆమె అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యలు, సిబ్బంది కొరత, భూ వివాదాలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో డాక్టర్ లక్ష్మీ చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలత, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అంశాలపై చర్చించినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ తో పాటు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కూడా ఆమె మర్యాదపూర్వక భేటీలో మాట్లాడారు, నియోజకవర్గ రాజకీయాలపై కొంత సేపు చర్చించారు. కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో ప్రజల్లో ఉన్న స్పందన, అభివృద్ధి కార్యక్రమాలు అమలు, టిడిపి ఇన్చార్జిగా గ్రామాలలో పార్టీ క్యాడర్ తో ఆమెకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి వివరించారు. ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు యువతకు స్ఫూర్తిగా అనేక కార్యక్రమాల ముందుకు తీసుకు వెళుతున్నారని, అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు. యువత విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు లక్ష్యంగా నా పయనం నడుస్తుందని డాక్టర్ లక్ష్మి ఎంపీ గారు సతీష్ తో కొంతసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ...తిరిగి దర్శిలో తెలుగుదేశం జెండా ఎగురుతుందని, మీరు పడుతున్న కష్టం తెలుసని ఆయన డాక్టర్ లక్ష్మీ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

రైతును రాజుగా చూడడమే చంద్రబాబు లక్ష్యం

విశాలాంధ్ర - దర్శి: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య వ్యవసాయ అధికారులు ఏడి ఎ బాలాజీ నాయక్, ఏవో అనురాధ ఉన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు రైతును రాజుగా చూడాలన్న లక్ష్యంతో ప్రతి రైతు ఇంటికి వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లా ప్రకటన హర్షణీయం

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం జిల్లాను ప్రకటించి ఆమోదం తెలిపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేస్తూ గురువారం టిడిపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి దేవరాజు గట్టు నుండి పెద్దారవీడు పట్టణం వరకు భారీ బైక్ ర్యాలీ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పెద్దారవీడు మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మండల కూటమి నాయకులు నిర్వహించారు.

ఆదుకునేందుకే 'రైతన్న మీకోసం'

విశాలాంధ్ర- వెలిగండ్ల : ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రైతన్న మీకోసం ఏర్పాటు చేసిందని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జిల్లాలపాడు గ్రామంలో రైతన్న మీకోసం వ్యవసాయ అధికారిని తమ్మినేని శిల్ప నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి ఊతమిచ్చేందుకు రైతన్న నీకోసమే ఏర్పాటు చేసిందని రైతులందరూ ఈ అవకాశాని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం వాసు, ఎంపీడీవో ఆర్ గంగాధర్, ఎస్సై కృష్ణ పావని, టిడిపి మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మినిగా కాశయ్య, సోము చౌడారెడ్డి, చెంచి రెడ్డి, కసునూరు మౌలాలి, ఎర్రగుంట్ల బ్రహ్మయ్య, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

'రైతన్న మీకోసం' సర్వే పర్యవేక్షణ

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న రైతన్న మీకోసం సర్వేను గురువారం మండల వ్యవసాయ అధికారి కే.ప్రకాష్ రావు పర్యవేక్షించారు. నాగరాజు గుంట మునగపాడు గ్రామాల్లో జరిగే రైతన్న మీకోసం ఆప్షన్ సర్వేను పరిశీలించారు. నీటి భద్రత, ఆధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెస్, మద్దతు ధర 5 సూత్రాలను గ్రామాల్లోని రైతులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన టీం సభ్యులు సర్వే చేసి రైతులకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శర్మ, శ్రీను తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహా స్వామి కొండకు ఘాట్‌రోడ్ త్వరగా పూర్తి చేస్తాం..

– డీఈ రమణయ్య

విశాలాంధ్ర -మద్దిపాడు : లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లి ఘాట్ రోడ్డు పనులు త్వరగా పూరి చేస్తామని డిఈ రమణయ్య అన్నారు. తొలుత కొండ క్రింద ఉన్న వినాయక, ఆంజనేయ స్వామికి పూజ నిర్వహించారు. ముహూర్త సమయంలో వేదమంత్రాలతో నిర్వహించారు. శంకుస్థాపన నోట ఒకటి కొబ్బరికాయలు కొట్టి పూజలు ఘాట్ రోడ్డు పార్టీలకతీతంగా జరగడం ఉత్సాహాన్ని ఆనందాన్ని నింపింది ఐక్యతను చాటారు. ఎంపీడీవో షేక్ నాగూర్ వలి, ఎస్సై రమేష్ బాబు సైడ్ ఇంజనీర్ డీవీకే ప్రసాద్, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -పీసీపల్లి : మండలంలోని గుంటుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని గురువారం ఎంపీడీవో జీవీ కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ మెనూ ప్రకారమే పిల్లలకు భోజనాలు అందించాలన్నారు. అలాగే నాణ్యతవిషయంలో రాజీ పడకూడదన్నారు. మధ్యాహ్న భోజనం పథకంపై తల్లిదండ్రుల ద్వారా ఎటువంటి ఫిర్యాదులు తమకు రాకూడదన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కూర్చుని ముచ్చటిస్తూ భోజనం చేశారు. మరుగుదొడ్లు పాఠశాల ఆవరణంలోని పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయేతర బృందం అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవాలని ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ఢాకల పుల్లయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొక్క జొన్నకు క్వింటాకు రూ.2,400లు మద్దతు ధర ప్రకటించినప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో చేసేదేమీ లేక రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను తెరవాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22, 23, 24 తేదీలలో తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు విద్యార్థి, గిరి వర్ధన్ ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22, 23, 24 తేదీలలో అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన హై స్కూల్ ప్లస్ మైనంపాడు విద్యార్థి తన్నీరు సాయి శ్రీవాణి ప్రతిభ కనపరిచిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు, వీరిద్దరూ త్వరలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని

ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎల్ నరసింహారావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారుల్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్‌ను ప్రత్యేకంగా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుడు ఓ.హనుమ చారి పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శుక్రవారం 28 । నవంబరు । 2025

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు : పేద ప్రజలకు ఆర్థికంగా అండగవ ఉండాలన్న ఉద్దేశ్యంతో, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం టంగుటూరు మండలం, తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 106 మంది లబ్ధిదారులకు రూ.55.08 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, సంతోషంగా ఉండాలని, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్థికంగా నష్ట పోరాదన్న ఉద్దేశ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. ఈ రోజు కొండపి నియోజకవర్గ పరిధిలో 106 మందికి 55 లక్షల 8 వేల రూపాయలు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1167 మంది లబ్దిదారులకు 9 కోట్ల 4 లక్షల 32 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కొండపి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం పట్ల ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నట్లు మంత్రి అన్నారు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం కార్యక్రమంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంట మందికి ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. దీపం -2 పథకం కింద సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీన ఎన్టిఆర్ భరోసా పింఛన్లు 4వేలు, 6వేలు, 10వేలు, 15 వేల రూపాయల వంతున సంవత్సరానికి 3వేల కోట్ల రూపాయలు అందచేయడం జరుగుచున్నదన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ చెప్పారు. గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు వచ్చిన పురోగతిని సమీక్షించారు. జిల్లాలోని పరిస్థితిని కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు. ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తయిందని, వాటిని సిస్టంలో ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరులోగా ఈ ప్రక్రియను కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసును కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, జాన్సన్ పాల్గొన్నారు.

ఐక్యతతో కాంగ్రెస్‌ని బలపరుస్తాం

నదీమ్ జావేద్

విశాలాంధ్ర-ఒంగోలు : పేద ప్రజలపై మోయలేని భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సమస్తాగత నిర్మాణంపై కార్యవర్గ సమావేశం ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసీసీ ముఖ్య కార్యదర్శి ప్రకాశం జిల్లా పరిశీలకులు నదీమ్ జావేద్, పిసిసి సమన్వయ కర్తలు జాన్ బాబు, బివై కిరణ్,రాణి మేకల సతీష్ పాల్గొన్నారు. నదీమ్ జావేద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సోనియాగాంధీ ఆశీస్సులతో రాహుల్ గాంధీ నేతృత్వంలో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి బి.ఆర్ గౌస్ కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ,కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డి.సుబ్బారెడ్డి, దర్శి నియోజకవర్గ ఇన్చార్జి కైపు.కృష్ణారెడ్డి, జిల్లా ఎస్ సి చైర్మన్ మన్నం. ప్రసన్న రాజు, సయ్యద్ జావెద్ అన్వర్, కే కే సి జనరల్ సెక్రటరీ సుదీర్ వర్మ, కిసాన్ సెల్ కే సుబ్బారావు, మైనార్టీ మహబూబ్ అలీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు భాగంగా ప్రకాశం జిల్లా ఇన్చార్జి ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు గురువారం పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహం అనేది ఒక సామాజిక దురాచారం, చట్ట ఉల్లంఘన, ఇది బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధిని అడ్డుకుంటుందని, వారి కలలను సహకారం చేసుకోకుండా నిరోధిస్తుంది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణారెడ్డి, అర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏఐసీసీసీ సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర - దర్శి: దర్శి మండలం,వెంకటాచలం పల్లి గ్రామంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. ఏఐసిసిసి రాష్ట్ర కో ఆర్డినేటర్ వై. ఆదామ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ రెవరెండ్ దేవదానం రెవ, జాన్, రెవ, దేవప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రిస్మస్ సందేశం అందించారు. పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు ఐక్యత కలిగి ఉండాలని, క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించాలని, కలిసి దేవుని పని చేయాలని వక్తలు కోరారు. అనంతరం ఏఐసిసిసి స్టేట్ కోఆర్డినేటర్ రెవరెండ్ ఆదామ్ బాబు, ఏఐసీసీసీ స్టేట్ యూత్ సెక్రటరీ బలబద్ర సురేష్ కేక్ కట్ చేయడం జరిగింది. ప్రకాశం జిల్లాలోని పలు మండలాల నుండి 200 సేవకులు పాస్టర్లు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చితార్థ వేడుకలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా జంట కాబోతున్న వధువరులను ఆయన ఆశీర్వదించారు.

మార్కాపురం జిల్లా ప్రకటనపై హర్షం

విశాలాంధ్ర- పెద్ద దోర్నాల: మార్కాపురం జిల్లాను ఆమోదం తెలిపినందుకు బుధవారం మండలంలోని గంటవానిపల్లి గ్రామంలో టీడీపీ నేతలు ఆనందం వ్యక్తం చేశారు. మండల టిడిపి మండల కన్వీనర్ షేక్ బాబు సాహెబ్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరీ క్షన్ బాబు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ముఖ్యఅతిథి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా చేయడంపై ఎరీ క్షన్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. దోర్నాల మండల టిడిపి నాయకులు మాజీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించి తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని ఎంపీడీఓ అజిత కోరారు. కస్తూరిభా గాంధీ పాఠశాలలో గురువారం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ అజిత మాట్లాడుతూ చదువు పూర్తి అయిన వెంటనే మైనార్టీలు తీరకుండా కొందరు తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారని అంటువంటి సంఘటనలు ఎవైనా ఉంటే తక్షణమే అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి అడ్డుకోవాలని చెప్పారు. మండల విద్యాశాఖాధికారి ఎం.సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులతో అంతర్గతంగా ఎంతో తెలివి ఉంటుందని అవగాహన వచ్చిన రోజున బహిర్గతమౌతుందని అన్నారు. అందుకు నిదర్శనం విద్యార్థులతో ప్రభుత్వం నిర్వ హించిన మాక్ అసెంబ్లీ ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. డైనింగ్ హాల్, హాజరు శాతం, పరిసరాలను పరిశీ లించారు. సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రిన్సిపాల్ సుజిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు మెట్రిక్ టన్నుల పశువుల దాణా పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు:

తురక పాలెం గ్రామంలో గురువారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రాయితీ పై ఐదు మెట్రిక్ టన్నుల పశువుల దాణాను పంపిణీ చేసారు. రాష్ట్ర నాటక రంగ అకాడమి డైరెక్టర్ బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి , సర్పచి చంద్రగిరి గురువా రెడ్డి, వ్యవసాయాధికారి ప్రసాద రావు, తాళ్లూరు పశువైద్యాధికారి డాక్టర్ ప్రతాప్‌లు పాల్గొని పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుపోషకులను ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వివరించారు. ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. వ్యవసాయాధికారి ప్రసాద రావు ఆధ్వర్యంలో రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల కోసం వ్యవసాయశాఖ అందిస్తున్న సబ్సిడీలను, రబీలో సాగు చేయవలసిన పైర్లు, సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. 64 మంది రైతులకు దాణాను పంపిణీ చేసారు. వీహెచ్ ఏ ఏడు కొండలు రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలకు కిటికీలు, బీరువాలు అందజేత

ఎన్ ఎస్ కే సీ ట్రస్ట్ తరపున సాయం

విశాలాంధ్ర-ఒంగోలు : డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ తరపున ఒంగోలు అగ్రహారంలో గల మున్సిపల్ హై స్కూల్‌కి రూ. రెండు లక్షల విలువగల పది కిటికీలు, రెండు బీరువాలు అందజేశారు. గతంలో హై స్కూల్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో కన్వీనర్, వికసిత భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి ని కిటికీలు, బీరువాలు కావాలని కోరగా ఆయన అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని వాటిని పాఠశాలలో అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకి, ఆపదలో ఉన్న వాళ్లని ఆదుకునేందుకు అవసరమైన సాయం అందజేసేందుకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుంది అని నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా ఉపఅధ్యక్షులు రాయపాటి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమర సింహం, మహిళా నాయకురాలు తీగల సత్యవతి, 5వ మండల అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ,1వ మండల కన్వీనర్ కొప్పురి సతీష్ , జిల్లా బీజేపీ మహిళా నాయకురాలు లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ రావు,3వ మండల కన్వీనర్ ఊటుకూరి మహేష్,మాజీ మండల అధ్యక్షులు గుర్రం రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన సామర్థ్యాలు పెంపొందించాలి

విశాలాంధ్ర - పర్చూరు : పాఠ్యాంశంలోని సామర్థ్యాలను పెంపొందించే విధంగా విద్యార్థులకు బోధన ప్రక్రియ ఉండాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్‌జేడీ) లింగేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను గురువారం ఆర్‌జేడి ఆకస్మికంగా సందర్శించారు. ప్రతి తరగతిలోని విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.తరగతులను బట్టి రెండక్షరాలు,మూడు అక్షరాలు,నాలుగు అక్షరాల పదాలతో పాటు చతుర్విధ ప్రక్రియలు విద్యార్థులకు సులభంగా నేర్పించా లని తెలిపారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాలను పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆ విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. మండల విద్యాధికారులు శివ కోటేశ్వరరావు, వెంకట్రామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొదుగుల నాగిరెడ్డి ఉన్నారు.

పీఎంఎవై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర - అద్దంకి : ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వరాధిని మండల ప్రజలకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే వాళ్ళు సచివాలయంలో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 30 వరకు మాత్రమే గడువు ఉందన్నారు.

డ్రగ్స్,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - రేపల్లె : స్థానిక ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బేతపూడి గ్రామంలో ఇంటి ఇంటికీ వెళ్లి వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు డ్రగ్స్ మాదకద్రవ్యాల వినియోగం దుష్పరిణామాలు, వాటి నుండి దూరంగా ఉండే విధానాలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ డాక్టర్ దివ్య తేజోమూర్తి సందర్శించి వాలంటీర్లను ప్రోత్సహించారు. వాలంటీర్లు గ్రూపులుగా విభజించుకొని గ్రామంలో తిరుగుతూ డ్రగ్స్ వినియోగం చేయవద్దని, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాలనే అవగాహనను గ్రామస్థులకు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్. దాసు సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

షాదీఖానా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న షాదీఖానా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు అయినా షేక్ అబ్దుల్ రషీద్ , సెక్రెటరీ సయ్యద్ ఆజాద్, మెంబర్స్ షేక్ సిరాజ్ , షేక్ గఫార్, సయ్యద్ షమీమ్, పఠాన్ షాహినా,శాసన సభ్యులకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సమైక్య వేదిక గౌరవ అధ్యక్షులు డా. అల్లాబక్షి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ,జిల్లా అధ్యక్షులు పఠాన్ అహ్మద్ భాష,బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు బాజీఖాన్, బాపట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సుభాని, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు కూటమి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరీమణులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై పోలీసుల అవగాహన

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని నాయనిపల్లి వెస్ట్, ఈస్ట్, అలాగే ఓఆర్ఎస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి యాప్, మాదక ద్రవ్యాల ప్రమాదాలు పోక్సో చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించా రు.ఈ సందర్భంగా పోలీసులు పిల్లలు, బాలికలు, యువత భద్రతను పెంపొందించేందుకు శక్తి యాప్ ఎంత ముఖ్యమో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందే విధానం, మహిళలు-బాలికల రక్షణకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అప్రమత్త అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, చదువుపై ప్రభావం, భవిష్యత్తుకు కలిగే ప్రమాదాలను పోలీసులు విద్యార్థులకు వివరించారు. చీరాల పట్టణంలో డ్రగ్స్‌పై నిఘాను మరింత బలపరుస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.పోక్సో చట్టంపై నిర్వహించిన అవగాహనలో బాలలపై లైంగిక నేరాలకు కఠినశిక్షలు అమలులో ఉన్నాయని, ఏ చిన్న వేధింపులైనా వెంటనే పోలీసులకు లేదా శిశు సంరక్షణ కమిటీకి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ చట్టం బాలురకు కూడా సమాన రక్షణ కల్పిస్తుందని తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణ. వీరప్రసాద్, టి. శోభా దేవి, ఎం. నిర్మలాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు పోస్టింగ్ ఆర్డర్లు

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్‌వాడీ సేవల నాణ్యతను పెంచే లక్ష్యంతో గురువారం రేపల్లె ప్రాజెక్టులో 7మినీ అంగన్‌వాడి కేంద్రాలు, పల్లపట్ల ప్రాజెక్టులో రెండు మినీ కేంద్రాలు మొత్తం 9 మినీ ఏడబ్ల్యుసిలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని సుచిత్ర అన్నారు.ఈ సందర్భంగా అప్‌గ్రేడ్ అయిన 9 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు పోస్టింగ్ ఆర్డర్లను టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్ చేతుల మీదగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పిల్లలకు మెరుగైన పోషణ, ప్రీ-స్కూల్ విద్య, గర్భిణీ-పాలింత తల్లులకు సేవలందించడంలో అంగన్‌వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఈ 9 మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడం ప్రజల ఆరోగ్యం, అభివృద్ధికి పెద్ద అడుగు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి ఎంపీపీఎస్ (హెచ్‌సి) పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు శ్యాంప్రసాద్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థులకు నిర్వహించటం జరిగిందని తెలిపారు. క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, పరుగు పందాలు నిర్వహించడం జరి గిందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కె సురేఖ ఆయా టి.రత్న వేమవ్రి విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరకొండ దేవస్థానానికి రిఫ్రిజిరేటర్ వితరణ



విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి హైదరాబాద్ వాస్తవ్యులు మందపాటి పవన్ కుమార్ అలేఖ్య దంపతులు గురువారం రూ. 34వేలు విలువ కలిగిన రిఫ్రిజిరేటర్‌ను దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ చుండూరి మురళి సుధాకర్‌కు అందజేశారు. పాలకమండలి సభ్యులు,అర్చకులు పాల్గొన్నారు.

పోర్టబిలిటీ కార్డులకు రేషన్ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : పోర్టబిలిటీ కార్డులకు రేషన్ పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీచరణ్ రేషన్ డీలర్లకు సూచించా రు. గురువారం తహసీల్దార్ కార్యా లయంలో రేషన్ డీలర్లతో సమా వేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు వారి పరిధిలో లేని రేషన్ కార్డుల లబ్ధిదారులకు కూడా పోర్టబిలిటీ రేషన్ పంపిణీ చేయాలన్నారు.ప్రతినెల 26 నుండి 31వరకు వృద్ధులు వికలాంగులకు వారి ఇళ్ల వద్ద రేషన్ పంపిణీ చేయాలన్నారు. మిగతా వారికి 1వ తేదీ నుండి 16 వరకు రేషన్ పంపిణీ చేయాలన్నారు.సమయపాలన పాటించాలన్నారు. సమావేశంలో ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా మోహన్‌చంద్

విశాలాంధ్ర - సంతమాగులూరు : గురిజేపల్లి గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి ఎ.మోహన్‌చంద్ పదోన్నతి పొందారు. ఆయన డిప్యూటీ ఎంపీడీవో (జీ.ఎస్.డబ్ల్యు.ఎస్)గా సంతమాగులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతిర్మయి చేతుల మీదుగా పదోన్నతి పత్రాలను స్వీకరించి మండల కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ మండలం పరిధిలోని గ్రామ సచివాలయ వ్యవస్థ అభివృద్ధి, ఉద్యోగ సిబ్బంది పనితీరును మెరుగు పరిచేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం గురిజేపల్లి సర్పంచ్ దమ్ము వెంకటరమణ, శ్రీను, ఉపసర్పంచ్ గుంటి పెద్దబ్బాయి, టీడీపీ నేతలు వేముల లక్ష్మయ్య, రావిపూడి అనిల్, చెరుగూరి గాబ్రియేలు, మాజీ ఎంపీటీసీ వేమయ్య, మండల కార్యాలయ సిబ్బంది మోహన్‌చంద్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు వెంకటేశ్వర్లు ఎంపిక

విశాలాంధ్ర - జె.పంగులూరు : జాతీయ స్థాయి కోకో పోటీలకు జెపంగులూరు విద్యార్థి ఎంపికయ్యాడు. ఈనెల 22,23,24 తేదీలలో కాకినాడ పట్టణంలో స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఫర్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్17 ఖోఖో పోటీలలో జె పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి పేరం వెంకటేశ్వర్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టులో ఆడి ఆ జట్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడానికి కీలక పాత్ర పోషించి డిసెంబర్ 24న ఉత్తరప్రదేశ్‌లోని ఆయోధ్యలో జరిగే జాతీయస్థాయి అండర్-17 ఖోఖో పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక అయ్యాడు ఈ విద్యార్థి గతంలో కూడా అండర్ 14 సబ్ జూనియర్స్ విభాగంలో కర్ణాటక, జార్కండ్‌లలో జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో కూడా పాల్గొని పథకాలు సాధించాడని జె పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు తెలిపారు.జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి వెంకటేశ్వర్లు గురువారం కాకినాడ నుండి పాఠశాలకు చేరుకోగా తనను ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మేక హరిబాబు,ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు.స్థానిక ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ డైరెక్టర్ సీతారామరెడ్డి వద్ద శిక్షణ పొందాడని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

డిప్యూటీ ఎంపీడీవోగా సునీత బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి డిప్యూటీ ఎంపీడీవోగా బేతపూడి సునీత గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు పంచాయతీ కార్య దర్శిగా పనిచేస్తూ పదోన్న తిపై అద్దంకి డిప్యూటీ ఎంపీడీవోగా వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఎంపీడీవో వరాధిని, కార్యాలయ సిబ్బంది ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు శరత్ ఆహేర్

విశాలాంధ్ర - రేపల్లె : దేశాభివృద్ధి కోసం రాహుల్ గాంధీ జోడోయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుని అంకితభావంతో పనిచేస్తున్నారని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు శరత్ ఆహేర్ అన్నారు. గురువారం పట్టణంలోని మోపిదేవి అపార్టుమెంట్స్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ప్రముఖ పారిశ్రామిక వేత్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన ఆహేర్‌ను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మర్యాద పూర్వకంగా దుశ్శాలువాలతో సన్మానించి పూల బొకేలతో ఆహ్వానించారు. సభలో ఆహేర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పిల్లల పిల్లర్లుగా ఉన్న కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా గ్రామ గ్రామాల్లో రెపరెపలాడేలా నాయకులు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఆనాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ప్రజలకు అవసరమయ్యే ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, రైతులకు రుణమాఫీ, కళాశాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు, తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజా బంధువుగా పేరుగాంచారని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో ముచ్చటించారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోపనాతి నాగబాబు, స్వామి నారాయణమూర్తి, రామనాథం సత్యనారాయణ, కొక్కిలిగడ్డ చక్రపాణి, ఆలూరు నారాయణ, కేసన రాముడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విభిన్న ప్రతిభావంతులు (శారీరక మానసిక వికలాంగులు)కు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. రన్నింగ్ మ్యూజికల్ చైర్స్ లాంగ్ జంప్ విభాగాలలో గురువారం పోటీలు జరగగా లిరన్నింగ్ పోటీలలో బాలుర విభాగంలో మొదటి స్థానంలో నరసింహ ద్వితీయ స్థానంలో మహేష్ నిలవగా బాలికల విభాగంలో మొదటి స్థానంలో లక్ష్మీసునంద ద్వితీయ స్థానంలో దుర్గా భవాని నిలిచారు.మ్యూజికల్ చైర్స్ పోటీలలో బాలుర విభాగంలో బి వేద మొదటి స్థానం సాధించగా కొమ్మిరోహిత్ ద్వితీయ స్థానంలో నిలిచారు బాలికల విభాగంలో మొదటి స్థానంను పావని ద్వితీయ స్థానమును సిరివెన్నెల సాధించారు. హాయ్ జంప్ పోటీలో బి రోహిత్ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ మండల స్థాయి పోటీలలో గెలిచిన విద్యార్థులు ఈనెల 29వ తేదీన బాపట్లలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని డిసెంబర్ 3వ తేదీన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా వీరికి బహుమతులు అందజేస్తారని జెపంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీల నిర్వహణలో స్పెషల్ ఎడ్యుకేటర్ దామరాజు భాస్కర మూర్తి, ఇఆర్పిలు యోహాను, అరుణ, సీనియర్ ఉపాధ్యాయుడు రావి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆదేశాలు మేరకు సంతమాగులూరు మండల స్థాయిలో దివ్యాంగ విద్యార్థులకు గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. ముందుగా మండల ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. విద్యార్థుల కోసం రన్నింగ్, స్కిప్పింగ్, క్యారం, షాట్ పుట్, డిస్క్ త్రో వంటి ఆటలను నిర్వహించారు.అంతేకాకుండా ఎంఈవో-2 దినేష్ కుమార్ చిన్నారులతో కలిసి క్యారం ఆడుతూ వారిలో ప్రోత్సాహం నింపారు. రన్నింగ్ లో జి.రాకేష్ కుమార్, ఎస్కే జాన్ సైదా, షాట్ పుట్ నందు పి.సాత్విక, సీహెచ్. నాగమణి, డిస్క్ త్రోలో ఇ.నాగచైతన్య, కె.నాగబాజీ విజయం సాధించారు. వీరంతా ఈనెల 29న బాపట్లలో జరిగే జిల్లా స్థాయిలో పాల్గొంటారని చెప్పారు. 2026 పారా (దివ్యాంగులు) ఒలింపిక్స్ పోటీలకు ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ఎం.బాలి, ఐఈఆర్టీ టీచర్లు జి.ఫిలిప్ రెడ్డి, జి.సీహెచ్. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



విశాలాంధ్ర - కర్లపాలెం : పూరి గుడిసెల్లో ఉన్న గిరిజన వృద్ధులకు దుప్పట్లు ను కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇనకొల్లు పోలీసురావు పంపిణీ చేశారు. అందులో భాగంగా తన స్నేహితుడు బొంత సామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో ఈ నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణపవరంలోని రోడ్డు ప్రక్కన ఉన్న30 గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కర్లపాలెం అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పేర్ల ధనుంజయరావు, గిరిజన నాయకులు ఏకశిర నరసింహారావు పాల్గొన్నారు.

పల్నాటి శ్రీరాములుకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : డిప్యూటీ ఎంపిడివో పదోన్నతి పొంది బాపట్ల మండల జి.ఎస్.డబ్ల్యు.ఎస్.ఆఫీసర్ నియమించబడిన పల్నాటి శ్రీరాములుకి మూలపాలెం సర్పంచ్ బోలిమేర అనిల్ కుమార్ అధ్యక్షతన ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. జమ్ములపాలెం సర్పంచ్ కటికల యెహోషువ,బాపట్ల మండల సర్పంచులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

30న రక్తనాళాల ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సుశ్రుత ఫౌండేషన్ హైదరాబాద్ ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్‌లో సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్త నాళాల(వెరికోస్ వీన్స్) వైద్య శిబిరం ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు రోటరీ కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు జాలాది కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు. రక్త నాళాల సర్జన్ కన్సల్టేషన్, వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి కోరారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవ సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల టౌన్ : ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 10వ తేదీ ఉదయం 10 గంటలకు చీరాల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో జరగనున్న జిల్లా స్థాయి సదస్సు కరపత్రాలను గురువారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పోరాట సమితి బాపట్ల జిల్లా అడ్వైజర్ నూకతోటి దత్తాత్రేయ, ఏఐటీయూసీ చీరాల మాజీ అధ్యక్షులు ఏ.బాబురావు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, సంక్షేమం, ఉపాధి అవకాశాలు, పునరావాసం వంటి కీలక అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చ జరుగుతుందని తెలిపారు. తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని తెలిపారు.సదస్సులో వారి ప్రధాన డిమాండ్లు వికలాంగులందరికీ నెలకు రూ.10,000 పింఛన్ ఇవ్వాలని,ఇల్లు స్థలం, పక్కా ఇల్లు, ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసిఉద్యోగ-ఉపాధి అవకాశాలు విస్తరించాలని,నిరుద్యోగ వికలాంగులకు రూ.10 లక్షల సబ్సిడీ రుణాలు అందించాలని,2016 వికలాంగుల హక్కుల చట్టం పూర్తిగా అమలు చేయాలని,దివ్యాంగుల సర్టిఫికెట్లలో శాతం నిర్ధారణపై షరతులు రద్దు చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పనపై సదస్సు జరుగుతుందని,ఈ సదస్సులో పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు పాల్గొననున్నాయని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 70131 55548, 83095 11183 నంబర్లను సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ కమిటీ నాయకులు పి.సునీత, వై.నాగేశ్వరరావు, బి.పోలయ్య, కె.కరీమూన్, కె.సురేష్ బాబు, పి.మల్లేశ్వరి, ఎం.ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పేటేరు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు మండలంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ధాన్యం ప్రభుత్వానికి అమ్ముకోవాలని తేమ 17 శాతం ఉన్నట్లయితే గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాకు రూ.2,389, ఫైన్ క్వాలిటీ ధాన్యానికి క్వింటాకు రూ.2,369 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని రైతులందరూ బయట తక్కువ ధరకు విక్రయించకుండా వ్యవసాయ శాఖ ద్వారా ధాన్యం విక్రయించుకోవాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు రాయల్ బాబు, టిపి, డీఈవోలు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా సుజాత

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బండ్లమూడి సుజాత డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందారు.ఈ మేరకు గురువారం ఆమె పిట్టలవానిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సీహెచ్.శేఖర్ ఆమెకు నియామకపత్రాలను అందజేశారు. మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో సమన్వయం పాటిస్తూ మండల అభివృద్ధికి తాను కృషి చేస్తానని సుజాత తెలిపారు. ఆమె పదోన్నతిపై అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు రైతులకు సూచించారు.మండలంలోని పల్లపట్ల గ్రామంలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని నాణ్యత, తేమ శాతాన్ని ఏవో చుక్కా విజయరాజుతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు.అనంతరం రైతన్న మీ కోసం సర్వేకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే సేవలను మరింత దగ్గర చేయడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే రైతన్న మీ కోసం సర్వే ప్రధాన ఉద్దేశమని చెప్పారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడి

విశాలాంధ్ర-మర్రిపూడి: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్నటువంటి రైతన్న- మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు గ్రామాన్ని సందర్శించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఎప్పుడూ సాంప్రదాయ పద్ధతిలో ఒకే పంటలు సాగు చేయడం వలన చీడపీడలు ఎక్కువగా వచ్చి దిగుబడులు తగ్గుతాయి కావున రైతులు పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడి తో పాటు భూమిలోని పోషకాలను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చునని తెలిపారు, అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా రైతుకు నికర ఆదాయం పెంచడం కొరకు రైతన్న మీకోసం కార్యక్రమం పెట్టడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు నికర ఆదాయం పెరుగుటకు పాటించవలసిన ఐదు సూత్రాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. వ్యవసాయ అనుబంధ రంగాలలో

అమలవుతున్నటువంటి వివిధ పథకాలను గురించి రైతులకు వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,గ్రామ ఉద్యాన సహాయకులు హర్షిని ప్రియ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

రైతు సేవా కేంద్రాల్లో....

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల: దోర్నాల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో

రైతున్నా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని స్వర్ణంధ్ర ఏ 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథం లో భాగంగా రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో కార్యాచరణ మన రాష్ట్రం అమలు చేస్తుంది.నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు , అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్ ,ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు వివరించడం జరిగింది.అలాగే భూసారా పరీక్ష లు ఆధారంగా ఎరువుల యాజమాన్యం, పచ్చి రొట్ట ఎరువులు, ప్రకృతి వ్యవసాయం,వ్యవసాయ యంత్రికరణ పథకాల గురించి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రెవెన్యూ అధికారి, గ్రామ పశు సంవర్ధక సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్రిస్మస్ సందడి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల పరిధిలోని గ్రామాలలో క్రిస్మస్ సందడి అలుముకుంది.డిసెంబర్ 25న జరగనున్న క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని గ్రామాల్లో భారీ క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసే పనులు జోరుగా సాగుతున్నాయి.స్టార్లను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరవనంగా అలంకరించడంతో వెలుగుల్లో మెరిసిపోతున్నాయి.

మల్లెబోయిన కుటుంబానికి ఎమ్మెల్యేఉగ్ర,దారపనేని సంతాపం

విశాలాంధ్ర -పామూరు: మండలం లోని తిరగల దిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయి బిన బాల బ్రహ్మయ్య కుమారుడు మల్లెబోయిన కిషోర్ యాదవ్(30) గుండెపోటుతో మృతి చెందారు. చిన్న వయసులో ఆకస్మికంగా మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ లువిచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఉచిత మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి మండలం మరిచెట్ల పాలెం గ్రామంలో బాలాజీ నర్సింగ్ హెూమ్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. రెడ్ క్రాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ పర్యవేక్షణలో మెగా బ్లడ్ క్యాంప్ ని కూడా నిర్వహించారు. జి ఎన్ ఎం ఎస్ రమేష్ నాయక్ కుమార్తె అద్వికా చౌహాన్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బాలాజీ నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ ఒంగోలు డాక్టర్ బి. బాలాజీ నాయక్ డాక్టర్ బి కిరణ్మయి చేతుల మీదుగా మెడికల్ క్యాంపును ప్రారంభించి 27 మంది యువకులు రక్తదానం సేకరించారు. ఉచిత మెగా క్యాంపులో సుమారు 100 మంది రోగులను పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇస్తర్ల శంకర్, దళిత సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమంద బాబు,తోపూరి రాకేష్,తోపూరి నిహిత, యాచవరపు సురేష్ రాజు, జనరాజుపల్లి ఇజ్రాయిల్ఎం. నాగార్జున ఏసుబాబు షేక్ మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన 'అన్నా'

విశాలాంధ్ర -కొనకనమిట్ల: మండలంలోని సల నూతల గాజుల పల్లె గ్రామంలో జర్నలిస్టు మువ్వా వెంకటేశ్వర రెడ్డి నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి గురువారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాక్షి విలేఖరి వెంకటేశ్వర రెడ్డి ఆయన సతీమణి శైలజాలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతోపాటు జడ్పీ జడ్పీటీసీ సభ్యుడు దాసరి ఏ,డుకొండలు మండల వైసీపీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి ,వైసీపీ నాయకులు బైరెడ్డి కొండారెడ్డి, వేంపాటి పోలిరెడ్డి మాజీ ఎంఈఓ వెంకటేశ్వర్ రెడ్డి చెన్నకేశవులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పేరంబొట్లపాలెంలో....

విశాలాంధ్ర-కురిచేడు: కురిచేడు మండలం పేరుంబొట్ల పాలెంలో గురువారం,వైసీపీ నాయకులు సారెడ్డి వెంకటేశ్వరరెడ్డి నూతన గృహప్రవేశం సందర్భంగా, ప్రకాశంజిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దర్శిఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు,వీరివెంట జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, జిల్లాఅధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి,జిల్లాలీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు పసుమర్తి వెంకట్రావు,జిల్లా మైనార్టీ సెల్ కార్యవర్గ సభ్యులు షేక్ మౌలాలి, మండలపార్టీ కన్వీనర్ యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య,నియోజకవర్గ ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షులు వీరగంధం కోటయ్య, మేరువ సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయతీ భవనం నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర -పెద్ద దోర్నాల: దోర్నాల మండలం గంటవాని పల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి భూమి పూజ నిర్వహించేందుకు విచ్చేసిన ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబుకు ముందుగా గంట వానీపల్లి గ్రామానికి చెందిన తోట కిష్టయ్య, మరి యు తోట పవన్, గంట వాణి పల్లి గ్రామస్తులు, మండల కన్వీనర్ షేక్ మాబు ఆధ్వర్యంలో బుధవారం ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరీ ఎరీక్షన్ బాబుకు ముందుగా స్వాగతం పలుకుతూ, మంగళ వాయిద్యాలతో, టపాసులు పేలుస్తూ, పూలు సల్లుకుంటూ స్వాగతం పలికారు. అనంతరం గ్రామపంచాయతీ ,కార్యాలయానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. అలాగే గంటవానీ పల్లి గ్రామ సర్పంచ్ యక్కంటి రమాదేవి కొబ్బరికాయ కొట్టి భూమీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్. మాబు సాహెబ్,, ఎంపీడీవో టిఎల్ ప్రసానా దేవి,, పంచాయతీ రాజ్ డి ఈ ప్రసాదు, మండల టిడిపి నాయకులు మాజీ మండలాధ్యక్షుడు ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, ఇరకసానీ దేవయ్య యాదవ్,టిడిపి నాయకులు కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి, దేసు నాగేంద్రబాబు, వై చెంచయ్య, గుంటక సుబ్బరాయుడు, కొప్పుల చెంచు రెడ్డి, సుబ్బారెడ్డి, యంగల్ రెడ్డి, కటికల శ్రీను, బిజెపి. మాజీ మండల కన్వీనర్ గండి వీరారెడ్డి, జనసేన పార్టీ మండల కన్వీనర్ కే మురళి, రామచంద్ర కోట దర్శనం దేవయ్య, బొమ్మలాపురం టిడిపి నాయకులు మల్లారెడ్డి, పెద్దోడు, గంటలు పల్లె నీటి సంఘం ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, గంటవాని పల్లె ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి నాయక్, గడ్డవాడి పల్లి సర్పంచ్ భర్త యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి,అయిన ముక్కుల ఫీల్డ్ అసిస్టెంట్ రామిరెడ్డి,. పోత్రాజు అధికారులు ,మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన విశ్రాంత రెవెన్యూ అధికారి చాగంరెడ్డి కొండారెడ్డి, విజయ దంపతుల కుమార్తె నూతన వధువు కంజుల నాగాంజలి వివాహ మహెూత్సవానికి జిల్లా వైయస్సార్ సిపి అధ్యక్షులు మరియు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ మహెూత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు చింతా శ్రీనివాస్ రెడ్డి, దర్శి నియోజకవర్గ వైయస్సార్ సిపి రైతు అధ్యక్షులు బంకా నాగిరెడ్డి, చాగం రెడ్డి చైతన్య రెడ్డి ,సర్పంచి గోపన బోయిన వెంకటేశ్వర్లు, గోపన బోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత బాపట్ల జిల్లాను రూపొందించుకుందాం: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాల్య వివాహాల నిర్మూలనకు, బాల్యవివాహ రహిత బాపట్ల జిల్లాను సాధించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదగా గోడ ప్రతులను ఆవిష్కరణ చేశారు. 18 సంవత్సరాల వయస్సు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరం అని అలాంటి వివాహాలు జిల్లాలో జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాల్యవివాహాల నిర్మూలన కొరకు బాల్ వివాహ్ ముక్త్ భారత్‌లో భాగంగా వందరోజుల ప్రత్యేక కార్యక్రమాలను విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలు దేవాలయ ప్రాంగణాలలో ఏర్పాటు చేసి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటుచేసి విజయవంతం చేయాలని తెలియజేశారు. బాల్యవివాహాల నిర్మూలనకై సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ (సిఫార్డ్) స్వచ్ఛంద సేవా సంస్థ రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఫార్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్, కోఆర్డినేటర్ బడుగు కిషోర్, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కోఆర్డినేటర్ శుభకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌కు పీఈటీ.శ్రావణి

విశాలాంధ్ర - వేటపాలెం : విశ్వవిద్యాలయ స్థాయి క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 2020 నుంచి దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌ను నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఐదవ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ నవంబర్ 24 నుండి డిసెంబర్ 25 వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జరగనున్నాయి. ఈ సందర్భంగా డిసెంబర్ 1 నుండి 5 వరకు రాజస్థాన్‌లోని బికనీర్‌లో నిర్వహించబోతున్న విశ్వవిద్యాలయ స్థాయి కబడ్డి పోటీలకు వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ పీఈటీ జరుబుల శ్రావణి టెక్నికల్ అఫీషియల్‌గా ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు తెలిపారు. శ్రావణి ఎంపిక పట్ల పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

క్విజ్ పోటీల్లో రేణింగవరం విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - జె.పంగులూరు : రోటరీ క్లబ్ ఆఫ్ జెపంగులూరు వారి ఆధ్వర్యంలో గురువారం కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీలలో రేణింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్టు ప్రథమ స్థానాన్ని సాధించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు 7వ తరగతి చదువుతున్న మట్టకొయ్య సంజన, 8వ తరగతి చదువుతున్న అన్నం వెంకటేష్ రెడ్డి, 9వ తరగతి చదువుతున్న బొగ్గవరపు అవినాష్ ఉన్నారు. మ్యాథమెటిక్స్ సైన్స్ ఇంగ్లీష్ సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలలో ఈ పోటీలు జరిగాయని రేణింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధిరెడ్డి శ్రీహరి తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ముగ్గురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయునితోపాటు మ్యాథమెటిక్స్ టీచర్ చంద్రశేఖర్ ఆంగ్ల ఉపాధ్యాయులు లక్ష్మి శ్రీనివాసరావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు అభినందించారు. ద్వితీయ స్థానంలో కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారని రోటరీ క్లబ్ ఆఫ్ జె పంగులూరు సెక్రటరీ రాయిని రామారావు తెలిపారు.

సమష్టి ఉద్యమ ఫలితమే మార్కాపురం జిల్లా

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు ప్రకటన మార్కాపురం జిల్లా సాధన సమితి సమిష్టి ఉద్యమ ఫలితమేనని మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ మెడబలిమి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కారణమైన మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో విజయోత్సవ సమావేశం జరిగింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భారీ కేకును కట్ చేసి స్వీట్స్ పంచుతూ, టపాసులు కాల్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడబలిమి వెంకటేశ్వరరావు, సీపీఐ సీనియర్ నాయకులు టి.సి.హెచ్.చెన్నయ్య మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రకటన మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలోని ఉద్యమ ఫలితంగా ఈ ప్రకటన వెలువడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల కలలు సాకారం అయ్యాయని, ఈ ప్రాంత ప్రజల కలల సహకారం నేటికి ఇంకా పూర్తి కాలేదని, గిద్దలూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, దొనకొండ, కురిచేడు మండలాలు ఒంగోలుకు సుదీర్ఘ దూరం కావడంతో దర్శి నియోజకవర్గాన్ని కూడా మార్కాపురం నూతన జిల్లాలో భాగం చేయాలని డిమాండ్ చేశారు. మల్లికార్జున స్వామి కొలువైన శ్రీశైలం ప్రాంతాన్ని కూడా మార్కాపురం జిల్లాలో కలపాలని కోరారు. మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో 65 రోజులు పాటు సుదీర్ఘ ఉద్యమంలో పాలుపంచుకున్నటువంటి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మికకర్షక,రైతు, వివిధ కుల సంఘాలు, విద్యార్థి, యువజన మహిళలు, ఉద్యోగ సంఘాల అందరికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏ ఒక్కరి నాయకత్వంలో జరిగిన ఉద్యమం కాదని ఇది సమిష్టి ఉద్యమమేనని సమిష్టి విజయమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రాచేటి ప్రసాదరావు, బీసీ నాయకులు యాపర్తి వీరయ్య, బట్టపోతుల వెంకటేశ్వర్లు, ఎస్టీ నాయకులు చెవుల అంజయ్య, వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మా రాజయ్య, గజ్జ వెంకటేశ్వర్లు, చేదురి లక్ష్మయ్య, నియోజకవర్గ బీసీ నాయకులు ముటుకూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ జెండాతో సోషల్ మీడియాలో పోస్టు

- పోలీసుల అదుపులో విద్యార్థులు
- బాపట్ల ఏజీ కాలేజీలో ఘటన
- విచారణ చేపట్టిన పోలీసులు

విశాలాంధ్ర - బాపట్ల : పాకిస్తాన్ ఫోటోతో ఓ విద్యార్థి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఘటన కలకలం రేగింది. వివరాల్లో కెళితే బాపట్లలోని ఆచార్య ఎన్టీ రంగా వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి వీరశివ కోటేశ్వరరావు తన ఛాతిపై పాకిస్థాన్ జెండాను తన చాతిపై పెట్టుకుని ఉన్న ఫోటో కనిపించింది. అనంతరం ఈ ఫోటోను మరో విద్యార్థి శశికిరణ్‌కు సంబంధించిన కాలేజీ గ్రూపులో పోస్ట్ చేశారు. పాకిస్థాన్ జెండాతో ఉన్న వీడియో కావాలిసిన వారికి తనకు మెసేజ్ చేయాలని పోస్ట్ చేశారు. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లింది. దీంతో ఇద్దరు విద్యార్థులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. విద్యార్థులకు పాకిస్తాన్ జెండా ఎక్కడి నుంచి వచ్చింది. గ్రూపులో ఎందుకు పోస్ట్ చేశారు అనే విషయంపై బాపట్ల పోలీసులు పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా విచారిస్తున్నారు.

ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ స్పందిస్తూ పాకిస్తాన్ జెండాతో ఉన్న ఫోటో ఏఐ జనరేటెడ్ ఫోటో అని విచారణ చేపడుతున్నామని తెలిపారు.

అనాథలతో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక సాన్ జో సేవాలాయ మానసిక వికలాంగుల అనాథ శరణాలయంలో గురువారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు అల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య అధ్యక్షత వహించగా అల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ సందేశమిచ్చారు. కొత్తపల్లి కిషోర్, సైదాల కుమారుడు ఐజాక్ పాల్ మొదటి పుట్టినరోజు సందర్భంగా అనాథలైన మానసిక వికలాంగులకు మధ్యాహ్నం భోజన సదుపాయము కల్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు పాలంకయ్య, కోటేశ్వరరావు, వెంకటనారాయణ, సోమ్లీబాయి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్త కృషి చేయాలి

విశాలాంధ్ర-దోర్నాల: తెలుగుదేశం పార్టీ శ్రీనివాసరావు పెద్ద దోర్నాల భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేసుకొని, ప్రతి ఒక కార్యకర్త పార్టీని పెంచేందుకు కృషి చేయాలని పరిశీలకుడు శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దోర్నాలోని వివిఆర్ లాడ్జి నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షేక్ బాబు సాహెబ్, దొడ్డ శేషాద్రి, చంటి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, పప్పతి, సుబ్బారావు, వెంగల్ రెడ్డి, దేశ్ నాగేంద్ర బాబు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆశలు ఇక ఫలించాయి. అయితే నియోజకవర్గంలోని ఆరు మండలాలు కనిగిరి డివిజన్‌లో కలుస్తాయనే అనుమానాలు, ఆందోళనలు ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో, ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారం కోసం శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నిరంతరంగా కృషి చేశారు. గత కొంతకాలంగా ఆయన పలుమార్లు అధికారులను, మంత్రులను, ముఖ్యంగా ముఖ్యమంత్రిలను వ్యక్తిగతంగా కలిసి గిద్దలూరు నియోజకవర్గానికి అన్యాయం జరగకుండా చూడాలని, అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాంతంలోని ఆరు మండలాలు మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగాలనే విషయాన్ని స్పష్టంగా వివరించారు. గిద్దలూరు ప్రజల ఆకాంక్షలు, భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా అవసరాలు అన్నింటినీ సమగ్రంగా వివరించి, ప్రజా ప్రయోజనాలను సమర్థవంతంగా ప్రతిపాదించారు. అశోక్ రెడ్డి పట్టుదల, ప్రజల తరపున చేసిన నిరంతరమైన పోరాటం చివరకు ఫలించింది. ముఖ్యమంత్రి గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలను మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగించేలా సానుకూలంగా అంగీకరించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా చేరడానికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.